ఆదిమధ్యం రమణమ్మ

# పరావర్తనం




రెండా మెట్ల దగ్గర కొచ్చేసరికి వీధి గదిలో టేబిల్, కుర్చీలు అటూ ఇటూ హడావిడిగా సర్దుతున్నవాళ్ళు. వీధిగదిలో కొచ్చేసరికి వంటింటి లోంచి పిండివంటలు తయారవుతున్న ఘుమఘుమలు వాసిస్తూ నోరూరిస్తున్నాయి.

వస్తే ళ్ళో ఉన్న చెల్లి సంబరాన్ని చిరాగ్గా చూసింది సుమ. వనజ కేసి చిలిపిగా చూసింది విమల.

"నీ చిరాకులు, కోపాలు, తాపాలు ఇక కొద్ది రోజులే, అమ్మాయ్" అని కళ్ళు, గొంతు గుండ్రడంగా నున్నలో పుట్టి గిరున వాలుజడ వయ్యారంగా వూగుతుండగా టేబిల్ వైపు తిరిగింది. ఫ్లవర్ వాజులో పువ్వులు సర్దుతూ పక్కకి తిరిగి ఏదో అంబోయింది విమల. కాని వనజ అక్కడ లేదు. ఆమె చెప్పు అన్నారు

వనజ విసవిసా వంటింట్లోకొచ్చి, "ఎందు కమ్మా అక్కడికి వాళ్ళనీ మేపడానికి అవస్థ పడతావ్" అంది చిరాగ్గా చూస్తూ.

"శుభమా అని ఏ టాపిక్ మాటలు చెప్పూ—బిడ్డోడు తున్నావ్. త్వరగా స్నానం చేసి ముస్తాబవు. వాళ్ళు వచ్చే టైమ్ అయింది. ఇప్పటికి నీ ముచ్చటలు పెడితే కాని అప్పటికి తేలవు" అంది సుశీలమ్మగారు చిరునవ్వు లోలక బోస్తూ ఆప్యాయంగా కూతుర్ని చూస్తూ.

తను వరాగ్గానే స్నానం చేసింది. చల్లటి నీళ్ళు పోసుకునిస్తూ ఒంటిమీద జారుతున్నాయి, సబ్బు నురగతో కలిసి. అయితే ఆ చల్లదనం మనసు కెక్కడం లేదు. మనసు కోపంతో, రోషంతో

మండుతూంది. దాన్ని ఎలాగో చల్లార్చడం?

తన ఆలోచనలు తనకే నవ్వు తెప్పిస్తున్నాయి. ఎలా అయినా స్నానం అయ్యాక కాస్త వేడి తగ్గింది.

నిరాడంబరంగానే తయారైంది. కనకాంబరాల మాల తల్లో తురుముకుంది. సోగకళ్ళని కాటుక, గులాబి బుగ్గల్ని పౌడరు ముద్దాడాయి. "ఏడీ ఒక్క పురుషుడూ ముద్దుపెట్టడే? మీదేం రా అదృష్టం" అని వాటిని ముద్దాడింది. పలచటి పాల కలువు లాంటి వెంకటగిరి జరీ చీరతో కూడా అలాగే అంది. 'నిన్నుతప్ప ఇతరుల్ని ఎన్నడు ముట్టుకోనిస్తానా? ఈ స్పర్శ నాకే సరి" అని పమిట కొంగుకో ముద్దు పెట్టి సత్కరించింది.

చిన్నగా నవ్వే గులాబి పెదవులు. సుడులు తిరిగే బుగ్గలు. ఆ— పర్వేదు అనుకుంది నిలువు టద్దంలో చూసుకుంటూ. అయినా ఇంత శ్రమ అవసరమా ? వనజ ముద్దుల గుమ్మలా ముందు గదిలో కొచ్చి పెళ్ళి వారి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది.

ఎదురుగా ఉన్న పెళ్ళి కొడుకుని చూసి ఆశ్చర్యాన్ని దింపుకున్నాయామె కళ్ళు. సమయంలో కోపం, రోషం, ఉలిపికతనం అన్నీ ఒక్కసారిగ ఎగిరి పోయాయి.

గంభీర ప్రశాంత వదనం. చామనచాయ రంగులో అందమైన రూపం. విశాలమైన కన్నులతో రెప్పలు వాల్చకుండా నిశ్చలంగా తననే నిశితంగా పరిశీలిస్తున్నాడా అబ్బాయి.

కనురెప్పలు బరువుగా వాలిపోయాయి.

సిగ్గు కాదు—సంకోచం.

స్థిర చిత్తంతో, ప్రశాంత వదనంతో శాంతంగా చూస్తున్నాడా అబ్బాయి. ఒక్క క్షణం చూపులు కలిసి విడిపోయాయి. తను వాటితాపున్ని ఆయత్తం చేసుకుంటూండగా అతని తల్లి "అమ్మాయీ! ఒక త్యాగరాజ కీర్తన పాడమ్మా" అంది.

"వచ్చు కాని మరిచి పోయానండీ" అంది వెంటనే.

"ఫరవ లేదు. లలిత గీత మేదైనా పాడు" అన్నాడా అబ్బాయి అభ్యర్థనగా.

'పాటలంటే ఇష్టం కాబోలు—దిక్కు మాలిన సిత పద్ధతులు ఎప్పటికి పోయేను?' చిరాకు పడుతూనే "చివురులు వేసిన కలలన్నీ సిగలో పూలుగ మారాయి" అని పాడింది.

పాట పూర్తయిన తక్షణం ఏదో అవమానం ఫీలవుతూ నా పని అయిపోయింది లేళ్ళే అన్నట్టు ఎవరూ చెప్పకుండానే లోపలికి వెళ్ళిపోయింది. లేచి వెళ్ళేటప్పుడు ఆ అబ్బాయి ముఖం లోని మెరుపు కొద్దిగా నాపుల కద్దం పడింది.

లోపలి కొచ్చి మంచం మీద కిటికీ వారగ కూర్చుంది. కిటికీ తలుపు పక్కనే లోంచి తీగా ముందుగదిలోని సంగతులు తెలుస్తున్నాయి. మాటలు వినిపిస్తున్నాయి.


బేంకిలో ఉద్యోగమట.

గుండె బరువెక్కింది.

పిల్లాడు బాగానే ఉన్నాడు.

ఏం లాభం? కొనుక్కోవాలి.

బేరం కుదరదు.




ఒక్కడే కొడుకుట. రేటు బాగానే పలుకుతుంది. ముందు పుట్టిన పలుగు రాడపిల్లలకీ పెళ్ళిళ్ళయి పోయాయుట. 'వీళ్ళకీ ఆడ పిల్లలున్నా రన్న మాట మరి వాళ్ళ అవస్థ లెందుకు తెలియదట?'

ముందు గదిలో మాటలు చెవిని పడుతూంటే మనసు వ్యాఖ్యానిస్తూంది.

"పది వేలు కట్నమూ, ఆ పై లాంఛనాలూ అన్నీ ఇస్తామని ఎందరో వస్తున్నారండీ. కాని మాకు మీ పిల్ల నచ్చింది కాబట్టి, పది వేలలో నే అన్నీ సర్దుకుటాం' నిర్మొహమాటంగా అంటూం దావిడ.

తన తల్లి, తండ్రి అంత ఇమ్మకో లేమని బతిమాలుతున్నారు.

తన తండ్రి నానా అవస్థా పడి, అయిదారువేలు దాచాడు. పదో వాలుగు వేలు తటాలు పడి తేలేడు. అంతకు మించి లేలేడు. పది వేలూ వాళ్ళకే ఇస్తే మరి ఖర్చులో? తనూ ఉద్యోగం చేస్తూంది. అయిదారు వందలు సంపాదిస్తూంది. అది డబ్బు కాదు.

పెళ్ళికొడుకు ముఖం ఎలా ఉందో చూద్దామని కిటికీ వోరగా తెరిచింది. ఇటు చూశాడు పెళ్ళి కొడుకు. చూపుల యుద్ధం ప్రారంభించింది.

అతను ఇబ్బందిగా కదిలాడు.

కొన్ని నిమిషాలు గడిచాక "అమ్మా, అలా తిరిగొస్తాను. మీరు మాట్లాడుతూండండి" అని తను వీధిలోకి వెళ్ళాడు.

వనజ మనసులో చటుక్కున ఒక ఆలోచన వచ్చింది. పెళ్ళి వారి తడవుగా గది దాటి తలుపు తీసి, గది పక్క నున్న సందుగూడా వీధిలో పడింది. వీధిలోంచి వెళితే ముందు గదిలో వాళ్ళకి తను కనిపించదు. కనుక ఇంటి పక్కనున్న సందులోకి వెళ్ళి ఇంటి చుట్టే మరో సందులోంచి ముందు వీధిలో కొచ్చింది. అతను అప్పటికే చాలా దూరం వెళ్ళాడు.

గబగబా అతణ్ణి అనుసరించింది. అతను చిన్నగా బీచ్ వైపు దారి తీశాడు. నీళ్ళ దాకా నడిచి ఇసుకలో కూర్చున్నాడు.

తనూ పసుపు లాంటి పడకతో అదిరే గుండెతో వచ్చి అతని పక్కన చతికిల బడింది.

అతను ఆశ్చర్యంగా తన వేపు చూశాడు.

తను తమాయించుకుని "పొరపాటికి క్షమించండి" అంది.

అతను చిరునవ్వు నవ్వి, "క్షమించడానికి ఇందులో ఏముంది" అన్నాడు. ఆ మాటకీ, ఆ నవ్వుకీ కాస్త ధైర్యం వచ్చినట్టుంది."

"నేను కొంచెం మీతో మాట్లాడాలనుకుంటున్నాను."

"నాకు తెలుసు మీరేం మాట్లాడాలనుకుంటున్నారో?"

తెల్లబోయింది. "అయితే మీరే మొదలు పెట్టండి."

"కట్నం లేకుండా పెళ్ళి చేసుకో లేరా అంటారు. మీకు వ్యక్తిత్వం లేదా అంటారు. కట్నం తీసుకోవడం నీచం కాదా అంటారు?"

తెల్లబోయి చూస్తూ ఉండిపోయింది వనజ.

"కానీ, వనజగారూ, కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవడం నాకిష్టమే. మంచి ఆశయాలుండగానే సరికాదు. అవి ఆచరణలో పెట్టడానికి అవకాశాలు కలిసి రావాలి."

"ఆశయాలు ఉండే వారు అవకాశాలు తామే కల్పించుకుంటారు. వాటి కోసం చూడరు."

"నిజమే. కాని, ఒక సంగతి. నా తల్లి దండ్రులకు నేనొక్కడినే పురుష సంతానం. వారు శాకాహారులు కారు. చిన్నప్పటి నుంచీ పెంచి పెద్ద చేసిన తల్లి దండ్రులు బిడ్డలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వారి మనస్సు నొప్పించి, అన్నీ అంత సులభంగా నమ్మ చేయలేను."

వనజ మనసు వేడెక్కుతూంది. పెదవులు వణికిపోతున్నాయి. కళ్ళు ఎరుపు రంగును తిరుగుతున్నాయి.

"మీ వాదంలో బలం లేదు."

"లేదు, లేదు. మీరే చెప్పండి. మీకు తెలిసిన వారు ఎవరైనా కట్నం లేకుండా ఒకర్ని మీరు పెళ్ళి చేసుకోమంటారా

"ఇష్టం వుంటే చేసుకుంటాను."

"నే నలా చేయలేను. నా దృష్టిలో తల్లిదండ్రులు కూడా నా మనసులో సమానంగా తూగుతున్నారు. సారీ. క్షమించండి నన్ను."

కాస్సేపు ఏమీ మాట్లాడలేక పోయింది.

అతను బాధగా ఆమె కేసి చూశాడు.

అతణ్ణి వదిలి పెట్టాలని లేదు వనజకి. పెళ్ళాడ్డమో, లేకపోతే సముద్రంలోకి తోయడమో చేయాలని ఉంది. తమాయించుకుని అంది:

"పోనీ ఒకలా చేయండి. మా నాన్నగారు ఎంత గింజుకున్నా పది వేలు కంటే తేలేరు. ఆ పది వేలు కట్నం ఇచ్చేస్తే మరి పెళ్ళి? రిజిస్టర్ మేరేజి చేసుకుందామా?"

చిన్నగా నవ్వాడు ఆ మాటకి.

"వారి మనస్సు ముక్కలు చేసి కదా ఇలా నా మనసుని చంపుకోవడం?"

"అయితే ఒక పని చేయండి. అయిదు వేలు కట్నం పెళ్ళిలో ఇస్తారు. తక్కువని తరవాత ఇస్తారు. అది ఒప్పించండి పోనీ."

"ఆ తరవాత ఏమైనా చికాకులు వస్తే తట్టుకోగలరా?" అన్నాడు.

"నో" అంది ధీమాగా నవ్వుతూ.

ఇద్దరూ హుక లోంచి లేచారు. ఇంటి దాకా వచ్చి అతను వీధిలోంచి, ఆమె పెరడు లోంచి ఇంట్లో ప్రవేశించారు.

వనజ వీధిలో కెళ్ళినట్లు పెళ్ళివారి కైతే తెలియలేదు కాని, ఆమె తల్లికి, చెల్లెలికి తెలిసి పోయింది.

"ఏంటే నీ అఘాయిత్యం కూలా? పెళ్ళివారింట్లో ఉండగా ఎక్కడికి పోయావ్? వాళ్ళకి తెలిస్తే ఇంకేమైనా ఉందా?"

"ఎక్కడికీ వెళ్ళలేదమ్మా. కమల తో సారి పెళ్ళి కొడుకుని చూడ్డానికి పిలుచుకొద్దామని వెళ్ళాను."

కమల ఆమె స్నేహితురాలు.

"సరి సరి. నువ్వే వెళ్ళాలా" అంది పెళ్ళివారిని కదలక చిరాగ్గా ఉన్న మహాలక్ష్మమ్మగారు.

ఆ తరవాత కుదురని బేరం కుదిరిపోయింది.

ఆ తరవాత...

• • •

పళ్ళీ అమ్మ తన కోసం వంటింటిలో అతి శ్రద్ధగా పిండి వంటలు చేస్తుంటే, పై సంఘటన కళ్ళకు కట్టినట్లు అయింది. ఆ విషయాలన్నీ తలుచుకున్నప్పుడల్లా అప్పుడు జరిగినట్లు బాధిస్తుంది.

అంతేనా? తరవాత ఏం జరిగింది?

పెళ్ళయింది. వూళ్ళోనే అత్తారు. కులాసాగా కాపురానికి కెళ్ళింది. కాని కులాసా మిగల్లేదు. వాసువైతే పొందికగా గానీ వూసాడనట్లే ఉండేది ఎందుకో?

మామగారికి అతను జీతం ఇచ్చేసే వాడు.

తన జీతం అత్తగారి ఒళ్ళో పోసేది. సరదా లంతంత మాత్రంగానే తీరేవి. తన తండ్రి మిగతా అయిదు వేలు జమ చేయలేక పోయాడు. 'ఆఁ ఇంక చేసేదేముంది? తన జీతం అంతా ఇచ్చేయడం లేదా?' అని ధీమాగా ఉండేది. పుట్టింటికి తనని ఏ పండక్కీ

★

పతనం మనిషికి నిజమైన అద్దం. అప్పుడే తన నిజరూపాన్ని, స్వభావాన్ని చూసి, వాస్తవం గ్రహించ గలడు.

— డెనాంటే

ముందుగనే అపజయాల్ని, పతనాలను తెలుసుకున్నవాడు, మామూలు వ్యక్తికన్న రెట్టింపు మనోవేదనకు గురి అవుతాడు.

— పోస్టొయెవ్

★

పంపలేదు. మామూలు కదే! ఏస్పారుతే అనుకుంది. ఏవాది తిరిగింది.

"డబ్బు పట్టుకుని రా అమ్మా. ఎప్పుడు వీలైతే అప్పుడే. నాకు మాటంటే మాటే" అన్నారు మామగారు.

జాలిగా చూసింది భర్త కేసి, ఇంతేనా అని. ఎన్నో రకాల అడిగింది అతన్ని ఏకాంతంలో. ఒలిగింది. నిష్ఠూరా లెన్నో ఆడింది. అతను అన్నింటికీ తల వంచాడు. భరించాడు. "నే ముందే చెప్పానుగా, వనజా" అన్నాడు.

"మీ రింత చేతకాని వారనుకోలేదు" అని పౌరుషంతో పుట్టింటికి వచ్చేసింది.

పచ్చాక ఎన్నో అఘాయిత్యాలు చేస్తానంది.

కాని తలిదండ్రులు చల్లార్చేసేవారు.

"ఇది జీవితం, అమ్మా. నవలా, సినిమా కాదు అందమైన మలుపు తిప్పగడానికి, నీ జీవిత లరిటాకును నువ్వే చింపేసుకుంటావా? అయినా డబ్బు ఇస్తానని మాట ఇచ్చాను. నీ జీవితం పాడుకోకుండా దాస్తే అదే సరిపోతుంది. వాళ్ళే వెర్రివాళ్ళు" అన్నాడు తండ్రి.

"ఛీ, ఛీ. నా జీతం ఇదివరకే ఇచ్చాను. ఇంక ఇవ్వను, నాన్నా."

"పోనీ నా కిస్తావుగా" నవ్వాడు నాన్న.

అపజయం, ఆరాటం కన్నీళ్ళు టపటప సెలయేరులా దుముకుతుంటే వెక్కి వెక్కి పడింది. తండ్రి తనని దగ్గరగా తీసుకుని వోదార్చాడు. "జీవితాన్ని అర్థం చేసుకో. దానికి నీకు వయసు చాలదమ్మా. మనసు మండుతున్నా ఆలోచనలు చల్లగా చేయాలి. అనగాహన ఉండాలి. నీ తరవాత ఇంకా పెళ్ళి కావలసిన చెల్లెళ్ళు ఉన్నారు. నీ వేమైనా చేస్తే ఆ నీడ వాళ్ళ మీద పడుతుంది. అయినా అల్లుడు మంచివాడు. తలిదండ్రుల్ని కాదనలేక నలిగిపోతున్నాడు. కాని, నీ కేమమ్మా. కేవలం అయిదు వేల కోసం నీ జీవితాన్ని పాడు చేస్తావా?"

'ఛీ! ఈ పెద్దవాళ్ళంతా ఇంతే. ఇలాంటి వాళ్ళు ఉన్నంత వరకు ప్రగతి రాదు.'

తనూ వారిని కాదని ఏమీ చేయలేక పోయింది.

అప్పుడప్పుడు ఆఫీసు కొచ్చి వాసు కలిసేవాడు. బీచిలో వోదార్చేవాడు. ఇంటికి రమ్మనేవాడు కాదు. పోనీ తను ఇంటికి వస్తానని అనేవాడు కాదు. తనకి చిరాకెత్తిపోయి ఒక్కోసారి అతను పిలిచినా వెళ్ళేది కాదు.

తన జీతమంతా నాన్నే తీసుకుంటున్నారు.

జమ కూడబెట్టుంది.

అమ్మ చలిమిడి, జంతికలు, పిండివంటలు ముందర పెట్టింది సారె పెట్టి సాగనంపడానికి.

సారె చీరెతో తల్లీ తండ్రీ చెరో చెయ్యి పట్టుకుని వనజని అత్తారింటికి తెచ్చారు.

ఆ రాత్రి వాసు తనని కౌగిలిలో ఉక్కిరి బిక్కిరి చేశాడు.

అయినా ఆమె ఉడుకు తగ్గలేదు.

"వనజా! నాన్న రిటైరయ్యారు. అమ్మకి ఒంట్లో బాగుండడం లేదు. నాన్నకి పెన్షన్ కూడా వస్తుంది. ఇప్పుడు ఇంటికి యజమానులం మనమే. పెద్దవాళ్ళతో ఏదో సర్దుకు పోతూ ఉండాలి. వాళ్ళని శత్రువుల్లా చూడకూడదు. పంతాలకు, పట్టింపులకు పోకూడదు. అవును మనదే విజయం. ఆయనకు వచ్చిన డబ్బు, మీ నాన్న గారిచ్చిన కట్నం డబ్బు, నీవు అమ్మ కిచ్చిందీ పుచ్చుకున్నాను. ఇప్పుడు మీ నాన్న తెచ్చిందీ జమ చేసి నీ పేర బాంకిలో వేస్తాను. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో దాని గతి ఎవ్వరూ అడగరు. ఇప్పట్నుంచి ఇంటికి నేనే యజమానిని. నాన్న మాట ఏదీ కాదనరు అన్నీ నీ ఇష్టం ఇక సరా" చెవిలో గుసగుసలాడాడు.

"మీ చెల్లెలికి కట్నం కింద ఇస్తానన్నా ఏమీ అనరు తెలుసా?"

అయినా మంట పూర్తిగా చల్లారలేదు. అసహనం తీర లేదు.

తల్లీ, తండ్రీ వెళ్ళిపోయారు.

అత్తగారు వంటింటిలో ప్రవేశిస్తుంటేనా కెందుకత్తయ్యా శ్రమ? నే వచ్చానుగా. పోయినా మీరు రిటైరైనట్లే రెస్టు తీసుకోండి" అంది.

భర్తకి భోజనం పెట్టి ఆఫీసుకు పంపింది.

మామగారిని భోజనానికి పిలిచింది.

"ఆయన పని నే చేసుకుంటాలే. నువ్వు ముందు తినెయ్యి. నీ కాఫీసుకు టైమ్ అవడం లేదూ?"

పట్టరాని సంతోషం వచ్చింది వనజకి. ముసిముసి నవ్వును పెదవు మీద బిగించి" నే నాఫీసుకు వెళ్ళితే చక్కని సదుపాయాలు మీకు, మామగారికి ఆయనకి ఎలా కుదురుతా యత్తయ్యా అయినా మన కేం లోటు. కొద్దో గొప్పో ఆస్తి ఉంది. ఈ మేడుంది. మీ అబ్బాయికి ప్రమోషన్ వచ్చింది ఇంకెందుకు ఉద్యోగం? రిజైన్ ఇచ్చేశా నత్తయ్యా" అని, కాస్సేపు ఆగి ఇద్దరి ముఖాల్లోకీ చూసింది.

మామగారి ముఖం ముడుచుకు పోయింది. ముందు హాల్లోకి వెళ్ళిపోయారు. అత్తగారి ముఖం వెలాతెలా బోయింది. పాపం పూర్ ఫెలో. ఏనాడూ కానీ చేతిలో పెట్టుండగు మామగారు అని నవ్వుకుంటూ, "అయినా అంతంత చదివినవాళ్ళు వ్యక్తిగా వెళ్ళి ఉద్యోగం చేయనక్కర లేదులే అన్నారు మీ అబ్బాయి" అని వంటింట్లోకి వెళ్ళి పోయింది వయ్యారంగా వనజ.

అప్పుడామె మనసు చల్లబడింది. పేరు వెలుగుతున్నాయి ఆమె ముఖంలో.

*